# ప్రేమ కథలు

స్వీటీ రొమాంటిక్ లవ్ స్టోరీస్



మోహన్ పబ్లికేషన్స్



# తొలి ప్రేమకు గుడ్‌బై

ఆ రోజు సునీతకి పెళ్ళిచూపులు!

పెళ్ళిచూపులు కదాని ఓ అంగుళం మందాన మేకప్ ప్యాడ్ ముఖానికి పట్టించి ఫ్యాషన్ పెరేడ్‌కెళ్తున్నట్టు కొత్త పట్టుచీర కట్టుకుని మెరుపుతీగలా తయారవ్వడం ఆమె కస్సలు ఇష్టముండదు. అందుకనే రోజులాగే క్యాజువల్‌గానే తయారయ్యింది. ఆ మధ్యేదో ఫంక్షన్‌కెళ్తూ కట్టుకుని వచ్చి విప్పేసి హ్యాంగర్‌కు తగిలించిన గద్వాల్ స్నఫ్‌కలర్ శారీనే కట్టుకుంది.

సునీత మెరుపుతీగలా వుండకపోవచ్చు, కానీ ఆమెను చూడగానే ఎవరికైనా మనసులో ఓ మెరుపు అలా తళుక్కున మెరవకుండా వుండబోదు.

గులాబీపువ్వు అందం వేరు. మల్లెపూవు అందంవేరు. దేని అందం దానిదే, కానీ సునీత అందం మల్లెపూవులా నిర్మలమైనది.

ప్రతి ఆడపిల్ల జీవితంలో పెళ్ళిచూపులు ఓ అద్భుతమైన ఎపిసోడ్! అన్నీ కుదిరి అర్ధాంగిగా మారితే అదో తీపి జ్ఞాపకమౌతుంది. లేకుంటే చేదుగుర్తుగా మిగిలిపోతుంది.

అతనెలా వుంటాడో... పెళ్ళి చూపులకొచ్చేవాడ్ని పెళ్ళికొడుకని అనొచ్చా..ఏమో!' తనలో తానే నవ్వుకుంది సునీత.



# ప్రేమకు అర్థం తెలుసా..?

శేఖర్ న్యూసైన్స్ కాలేజీలో బి.ఏ.సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. అదే కాలేజీలో పార్వతి అనే అమ్మాయి కూడా చదువుతున్నది.

హైదారాబాద్‌లో ఉన్న ఆ కాలేజీ అనేకమంది యువతీ యువకులకు విద్యాదానం చేస్తున్నది. అంతేకాదు ఆ కాలేజీ ప్రేమికులకు ఆహ్వానం పలుకుతోంది.

శేఖర్ ఆ కాలేజీలో చేరినప్పుడు పార్వతి కూడ అడుగు పెట్టింది. ఇద్దరూ ఒకే గ్రూపుతో బి.ఏ.సెకండ్ ఇయర్‌చదువు కొనసాగిస్తున్నారు.

అయితే శేఖర్ మనసులో పార్వతి పట్ల స్నేహభావం క్రమంగా ప్రేమగా రూపుదిద్దుకుంది.

పార్వతిని చూసినప్పట్నుంచి శేఖర్ మనసు మనసులో లేకుండా పోయింది. శేఖర్‌కు తన మనసులోని అభిప్రాయాన్ని ఏ విధంగా తెలియజేయాలో అర్థం కాలేదు.

ఎదురుగా పార్వతి కనిపిస్తే ఆమె వంకే చూస్తూ జీవితం గడపాలను కుంటున్నాడు శేఖర్. ఆమెను తప్ప యింకెవర్నీ పెళ్ళి చేసుకోకూడదను కున్నాడు శేఖర్.

అయితే తన నిర్ణయాన్ని, మనసులోని ఉద్దేశ్యాన్ని ఒక ప్రేమలేఖ ద్వారా పార్వతికి అందించాలనుకున్నాడు శేఖర్.

ఈ ఐడియా మనసులోకి రాగానే శేఖర్ కాగితం కలం తీసుకొని ప్రేమలేఖరాసి పార్వతికి పోస్టుచేశాడు.

# తృప్తి పడకే మనసా..!

ఓరగా కళ్ళెత్తి చూసిందామె. ఎదురుగా వేరు శనక్కాయల బండి దగ్గర అతను నిలబడి ఉన్నాడు. వేడి వేడి పల్లీలు పొట్లం కట్టించుకుంటున్నాడు. ఆ పని చేస్తూనే మధ్య మధ్య ఆమె వైపు చూస్తున్నాడు. ఇద్దరి కళ్లూ కలిశాయి. ఆమెకి గుండె ఝల్లుమంది. 'నన్నే చూస్తున్నాడు' మనసులో గర్వంగా అనుకుంది. 'తనలాంటి అందగత్తెని ఎవరు మాత్రం చూడరు? అతనొక్కడే కాదు. ఏ మగాడయినా సరే... ఇక్కడున్నంత సేపూ చచ్చినట్టు అలా చూస్తూ ఉండవలసిందే! నలుగుర్నీ ఆకర్షించే తన టీనేజ్ అందంలో ఉన్న ప్రత్యేకతే అది' అతిశయం ఆమె చేత ఏమేమో ఆలోచింపజేస్తోంది. మరో మారు చూట్టూ చూసింది, ఇంకా ఎవరెవరు తన వైపు చూస్తున్నారో తెలుసుకోవడానికన్నట్టు! ఆమెకి తన గజం దూరంలో నిలబడి ఉన్నాడో యువకుడు. గ్రే కలర్ డ్రెస్‌లో అందంగా, హుందాగా ఉన్నాడు. చేతిలో బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ ఉపయోగించే బేగ్! అతని కళ్ళలో చెప్పలేనంత ఆత్రం! అదంతా.. అతనికి కావలసిన సిటీ బస్ కోసం! అతని దృష్టంతా రాబోయే సిటీ బస్ మీదే ఉండడంతో ఆమె అహం దెబ్బతిన్నట్టయింది. 'ఛీ! అందాన్ని చూడ్డం తెలీని గుడ్డి సన్నాసి' అచ్చ తెలుగులో మనసులోనే తిట్టుకుంది. 'సంపాదన కోసం ఎంత పరుగో! ఎంత ఆరాటమో, డబ్బుదేం ఉంది? ఇవాళ ఉంటుంది.. రేపు పోతుంది. డబ్బు శాశ్వతం కాదు. ప్రేమ శాశ్వతం' ఏవేవో ఆలోచించేస్తోందామె! ఇంతలో ఏదో బస్సొచ్చింది. ఆ యువకుడు ఎక్కి వెళ్ళిపోయాడు. అక్కడితో ఆమె ఆలోచనలు 'కట్' అయిపోయాయి. అంతలో...మళ్ళీ 'అతను' గుర్తొచ్చాడు. చుట్టూచూసింది. ఆమెకి ఆరడుగుల దూరంలో నిలబడి 'ఇటే' చూస్తూ వేరశనక్కాయలు ఒల్చుకు తింటున్నాడు. ఆమెకి తెలుసు..తను బస్సు ఎక్కేవరకూ అతను, అక్కడ..అలాగే కాలక్షేపం చేస్తాడని.

'అదంతా తన కోసమే! పడి చస్తున్నాడు!' అనుకుంటూంటే ఆమెకి చాలా గొప్పగా అనిపించింది. తనో పెద్ద విజేతలా ఫీలవుతూ బలవంతాన చూపులు పక్కకి తిప్పుకుంది. ఆమె కళ్ళకి మూడడుగుల దూరంలో కనిపించిందో శాల్తీ!. నల్లగా తారు డబ్బాలా! ఆ గున్న ఏనుగు చూపులు మాత్రం ఆమె మీదనే కేంద్రీకృతమయ్యాయి. అతని కళ్ళనిండా ఆకలి.. కాంక్ష.. కళ్ళతోనే ఆమె అందాల్ని ఆబగా తాగేసే ప్రయత్నం. చూస్తున్న ఆమెకి ఒంటిమీద గొంగళి పురుగులు పాకినట్టయింది. "ఛీ ఛీ! ఎలా చూస్తున్నాడో... అసహ్యంగా" చిరాగ్గా అనుకుంది. విసుగ్గా ముఖం తిప్పుకుంది. మళ్ళీ ఏదో బస్సొచ్చింది. చాలా మంది ఎక్కారు. అతనూ, తారు పీపా తప్ప! అతడు ఎక్కకపోవడం ఆమెకి సంతోషాన్నీ, తారు పీపా ఉండిపోవడం అసహ్యాన్నీ కలిగించాయి. ఆ మగ మృగం చూపుల్నుంచి తప్పించుకుందామని చూసింది. కానీ సాధ్యం కాలేదు. 'బస్సు ఒస్తే ఎక్కి వెళ్ళిపోవడం తప్ప గత్యంతరం లేదు' మనసులోనే అనుకుంది. అప్రయత్నంగానే తారు పీపా వైపు చూసింది. ఆ కళ్ళలో ఆకలి మాత్రమే కాదు పెదవుల చివర్నుంచి చొంగ కూడా కారంతోందేమోనన్న అనుమానం వచ్చింది. 'దొంగ రాస్కెల్... పెళ్లయిపోయినట్టుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Prema+Kathalu+Mohan+Publications](http://kinige.com/book/Prema+Kathalu+Mohan+Publications)**

* * *